

# నవభూమి

## వరంగల్

అనుబంధం

04 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## కేంద్ర ప్రభుత్వంపై

# కడియం శ్రీహరి గుస్సా



**జనగామ నవభూమి ఫిబ్రవరి 03** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడాన్ని నాడు అవమానించి నేడు రాష్ట్ర అభివృద్ధికి నేడు ఏమాత్రం సహకరించకుండా తెలంగాణపై సవతి తల్లీ ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర%శీ%గా అన్యాయం చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఏఐసిసి, టిపీసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈసంద ర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళు లు అర్పించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటాలను గౌరవించి అమరుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్నిఇవ్వడంజరిగిందన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏనాడూ తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఒక్క రూపాయి కేటాయించలేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఆనాటి సమయంలో మోడీ కేంద్ర ప్రధానిగా ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని అన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీ పార్టీ మొదటి నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా అగౌరపరిచే విధంగా, ప్రజల ఆకాంక్షను అవమానించే విధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహంతో వ్యక్తం చేశారు.అందుకే తెలంగాణకు ఏ రకంగా సహకరించడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి అనేకసార్లు ఎన్నివిజ్ఞప్తులు చేసినా పట్టించు కోవడంలేదని విభజన హామీలను పరిష్క రించడం లేదని అన్నారు. బీజేపీ పార్టీ ఏయే రాష్ట్రంలో ఆ రాష్ట్రానికి వేల కోట్ల నిధులు కేటాయించి రాజకీయంగా లబ్ది పొందే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్రం అంటే అన్ని రాష్ట్రాల కలయిక అని, దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడకుండా వివక్ష చూపడం దుర్మార్గమని మండిపడ్డారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక విధాలుగా బడ్జెట్ ను కేటాయించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి వంటి అనేక విజ్ఞప్తులు చేసిన ఏఒక్కటీ పట్టించు కోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదా, తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా?దేశంలోనే అత్యధిక జీడిపి అత్యధిక జీఎస్టి అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రమని తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజలకు తెలిపేందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రోడ్డుఎక్కిందన్నారు.తెలంగాణ బిజెపి ఎంపీలు నరేంద్ర మోడీకి గంగిరెద్దుల్లాగా తల ఊపడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి ఏం ఒరగబెట్టారని అన్నారు. తెలంగాణ నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు చవటలు, దద్దమ్మలు అని విమర్శించారు.వీళు ్ళ పేరుకేకేంద్రమంత్రులు అని తీల్లారిన లేస్తే ప్రెస్మీట్లు పెట్టి కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లకు తెలంగాణపై ప్రేమఉంటే,అభివృద్ధిపై చిత్త శుద్ధితో కేంద్రంనుండి ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా పౌరుషం ఉంటే తెలంగాణకు నిధులకు తీసుకురావాలని లేదంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదా? తెలంగాణలో ఉన్నది మనుషులు కాదా? అని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్ కూడా కాకుండా దొడ్డి దారిన కేంద్ర ఆర్థిక మంత్రయితే క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు ఎలా తెలుస్తాయని దుయ్యబట్టారు. బిజెపి పార్టీ మొదటినుండి తెలంగాణపై వ్యతిరేకత చూపుతూ రాజ్యాంగాన్ని, అంబేద్కర్ను అవమానించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇలాంటి మతతత్వ పార్టీ నుండి దేశాన్నికాపాడుకోవాల్సిన అవసరము%శీ%దని నొక్కి చెప్పారు. ఇప్పటికైనా తెలంగాణ బిజెపి ఎంపీలు నరేంద్ర మోడీ దగ్గర మోక రిల్లకుండా తెలంగాణ అభివృద్ధికి నిధులు తీసుకు రావాలని లేనట్లతే వెంటనే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా పోలీసులకు

# పతకాల పంట

- 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్-2025లో 12 పతకాలు



**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 3, నవభూమి:** కరీంనగర్లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ %ు% స్పోర్ట్స్ మీట్-2025లో మహబూబాబాద్ జిల్లా పోలీస్ క్రీడాకారులు 4 స్వర్ణ, 4 రజత, 4 కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు ప్రదర్శించిన ప్రతిభ ప్రశంసనీయమైనదని ,నేషనల్ స్థాయిలో కూడా వారు తమ ప్రతిభను ప్రదర్శించి పతకాలు సాధించాలని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడా స్పూర్తి పోలీస్ అధికారుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, ఆర్ఐలు భాస్కర్, అనిల్, ఆర్ఎస్ఐలు శేఖర్, సునందా తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణపై ఏనాటికి ప్రేమ లేదు

3

## 10న జాతీయ నులి పురుగుల

# నిర్మూలన కార్యక్రమం



2

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

### జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి,రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ఫిబ్రవరి 03** ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ మార్గదర్శకాల ప్రకారం, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల నోటిఫికేషన్ 03 ఫిబ్రవరి2025న (సోమవారం) విడుదలైందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈమేరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ముఖ్యమైన తేదీలను ఖరారు చేశారన్నారు.నామినేషన్లదాఖలుకు చివరి తేది 10ఫిబ్రవరి 2025 (సోమవారం) నిర్ణయించబడిందని ఈమేరకు నామినేషన్ల పరిశీలన11 ఫిబ్రవరి 2025 (మంగళవారం) జరుగుతుందన్నారు.అభ్యర్థిత్వ ఉప సంహరణకు చివరి తేది 13 ఫిబ్రవరి 2025 (గురువారం)గానిర్ణయించారన్నారు.పోలింగ్ 27 ఫిబ్రవరి 2025 (గురువారం) ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటలవరకు జరుగుతుందని.ఓట్ల లెక్కింపు 03మార్చి2025(సోమవారం)న నిర్వహించ బడుతుందన్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ 8 మార్చి 2025 (శనివారం)కి పూర్తవాల్సి ఉంటుందన్నారు.ఈనేపథ్యంలో రిటర్నింగ్ అధికారి, నల్లగొండ విడుదల చేసిన నోటీస్ ఫారం-1నోటిఫికేషన్ను 03ఫిబ్రవరి.2025న ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అన్ని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల (ఏఈ ఆర్వోస్)కార్యాలయాలు రెవెన్యూడివిజనల్ అధికారి(ఆర్డీవో)తహసీల్దార్కార్యాలయాలు జిల్లావిద్యాఅధికారి (డీఈవో)కార్యాలయం ఐడీఓసి మండల పరిషత్ అభివృద్ధిఅధికారి (ఎంపిడిఓ) కార్యాలయాలు, మండలవిద్యా అధికారి(ఎంఈఓ) కార్యాలయాలు పోలింగ్ స్టేషన్లు ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఇతర ప్రదేశాల్లో ప్రదర్శించామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

## బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు కూర్చోవడానికి అసౌకర్యంగా ఉండగా సీఐ ఆదేశానుసారం బెంచీలను బహుకరించిన

### పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి



**జనగామ** జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికులకు కూర్చోవడానికి ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు ఎస్సై లింగారెడ్డికి దృష్టికి తీసుకుపోగా సీఐ మహేందర్ రెడ్డి ఆదేశానూసారము సోమవారం ఎస్సై లింగారెడ్డి తక్షణమే 15 విశ్రాంతి బెంచీలను బహుకరించారు.

## నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు,సేవకార్య క్రమాలు నిర్వహించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు



**పాలకుర్తి నవభూమి జనవరి 03** జనగామ జిల్లా పాలకుర్తి మండలం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులకు, సన్నిహితులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి జన్మదినోత్సవం వేళ నియోజకవర్గవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### 10న జాతీయ నులి పురుగుల

# నిర్మూలన కార్యక్రమం



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ఫిబ్రవరి 03** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 10న మొదటి దశ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలోఅదనపుకలెక్టర్(స్థానికసంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి కలెక్టర్ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమ నిర్వహణపై జిల్లాస్థాయి అధికారులతో టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంవత్సరంలో ఆరు నెలలకోసారి రెండు సార్లు ఈనులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ నెల10న చేపట్టే ఈ కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రను అందిస్తామని, ఈ మాత్ర నులి పురుగుల సంక్రమణను నియంత్రించుటలో సహాయ పడుతుందని, జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1-19 ఏళ్ల వయసు గల పిల్లలందరికీ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.ప్రతి విద్యాసంస్థల్లో అత్యవసర ప్రతిస్పందన బృందం(ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం)కింద ఏఎన్ఎంలు ఆశాలు అందుబాటులో ఉండేలాచర్యలుతీసుకోవాలనిఆదేశించారు ఈనులిపురుగుల సంక్రమణ నిర్మూలన పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. అలాగే సరిపడా ఔషధ గుళికలు అందుబాటులో ఉండేలా సరిచూసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు ఐసీడీఎస్ సూపర్వైజర్లు సీడీపీఓలు పంచాయతీ కార్యదర్శులచే సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.అలాగే మున్సిపాలిటీలో సూపర్వైజర్లు మెప్మా ఆర్పీలతో సంయుక్తంగా సమావేశాలను నిర్వహించి ఈ కార్యక్రమంపై తెలియజేయాలని వివరించారు. అదే విధంగా ఫిబ్రవరి 10న అన్ని మండలాల్లోని పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారిని, మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పీహెచ్సీ డాక్టర్ ఐసీడీఎస్ సూపర్వైజర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఈకార్యక్రమం కోసం నోడల్ ఉపాధ్యాయులనుగుర్తించాలని పరిశు భ్రమైన తాగునీరు గ్లాసులు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. చేతుల పరిశు భ్రతపై విద్యార్థులు చిన్నారులకు పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దీనిపై ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని అందుకు తగిన కార్యాచరణను రూపొందించాలని సూచించారు.అలాగే ఈ నెల 10న చేపట్టే కార్యక్రమంలో ఎవరైనాఈమాత్రలువేసుకోని వారు%శీ%టే 17వ తేదిన మాప్ అప్ రోజుగా నిర్వహించి ఈనులి పురుగుల నిర్మూలన మాత్రలను అందజేస్తామని తెలిపారు.అనంతరం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన పోస్టర్లను అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్ డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, ఎస్సీసంక్షేమశాఖ అధికారి విక్రమ్ డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి పీఓ సీహెచ్ఐ స్వర్ణ కుమారి పీఓ ఎన్టీఈపీ భాస్కర్ డా.శ్యాం కుమార్, ఆర్బీఎస్కే నోడల్ అధికారి శ్రీవాణి, సీహెచ్ఓ జైపాల్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

### నేటి నుంచి 6వ తేదివరకు దివ్యంగులు,వయోవృద్ధులకు

# సహాయ ఉపకరణాల ఎంపిక

◆ **మహిళా సంక్షేమ శాఖ అధికారిణి, ఫ్లోరెన్స్**



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 03** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆలింకో హైదరాబాద్ వారి సహకారంతో దివ్యాంగులు వయోవృద్ధులకు ఫిబ్రవరి 4వ తేదీ నుండి 6 తేదీ వరకు సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరం నిర్వహించ బడినని మహిళా సంక్షేమ అధికారిణి ఫ్లోరెన్స్ తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు ఆలింకో హైదరాబాద్ వారి సహకారంతో సహాయ ఉపకారణముల ఎంపిక శిబిరములను ఫిబ్రవరి4వతేదీనుండి 6తేదీ వరకు సహాయ ఉపకారణముల కొరకు ఎంపిక శిబిరంను నిర్వహిస్తున్నా మన్నారు.కాబట్టి దివ్యాంగులు, వయోవృద్ధులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమ మహిళ శిశు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్ తెలియ జేశారు.ఫిబ్రవరి 04న: రైతు వేదిక, స్టేషన్ ఘనపూర్లోని, స్టేషన్ ఘనపూర్ జఫర్గఢ్ చిల్పూర్ రఘునాథ్ పల్లి మండలాల దివ్యంగులు వయోవృద్ధులు మాత్రమే అర్హులని తెలిపారు.ఫిబ్రవరి05న రైతువేదిక ముత్తారం గ్రామం పాలకుర్తి మండలంలో పాలకుర్తి దేవరుప్పుల కొండకండ్లమండలాల దివ్యంగులు వయోవృద్ధులు మాత్రమే అర్హులన్నారు.ఫిబ్రవరి06న రూమ్నెంబర్ 6 సమీకృత కార్యాలయాల సముదాయ%శీ% కలెక్టరెట్లోని సూర్యాపేట రోడ్డు జనగామ నందు జనగామ రూరల్ మునిసిపాల్టీ, లింగాలఘనపూర్, తరిగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల దివ్యంగులు,వయో వృద్ధులు మాత్రమే అర్హులని తెలిపారు.ఈఎంపిక నమోదు శిబిరానికి అర్హులైన దివ్యాంగులు ఈక్రింది ధ్రువపత్రాలతో హాజరు కాగలరని తెలిపారు. 1.సదరం సర్టిఫికెట్ (మినిమం 40శాతం)2.ఆదాయ ధ్రువీకరణ పత్ర%శీ%,రేషన్ కార్డు,3.ఆధార్ కార్డు 4.యుడీఐడి కార్డు(లేనిచో ఆన్లైన్ సెంటర్లో అప్లై చేసి రిసిప్ట్ అయిన తీసుకురావాలి)5. పాస్పోర్ట్ సైట్ రెండు ఫోటోలు ఇవ్వాలన్నా రు.గత ఐదు సంవత్సరాలలో దివ్యాంగుల సంక్షేమశాఖతో లబ్ది పొందిన దివ్యాంగులు అర్హులు కారని తెలిపారు.ఈఎంపికనమోదు శిబిరానికి అర్హులైన వయోవృద్ధులు ఈ క్రింది ధ్రువపత్రాలతో శిబిరానికి హాజరుకాగలరని తెలిపారు. 1.ఆధార్ కార్డు/ జనన ధ్రువీకరణ పత్రం. 2.లబ్ధిదారుడు లేదా వారి సంరక్షకుని యొక్క నెలవారీ ఆదాయం గరిష్టంగా రూ. వరకు ఉన్నట్లు చూపే ఆదాయ రుజువు కాపీ 15,000/- లేదా అంతకంటే తక్కువ లేదా రేషన్ కార్డు,3.పాస్పోర్ట్ సైట్ రెండు ఫోటోలు ఇవ్వాలన్నారు. ఈశిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులు వయోవృద్ధులకు గుర్తించడం మాత్రమే జరుగుతుందన్నారు. గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలియజేసి,సహాయ ఉప కరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించ బడుతుందని మహిళశిశుదివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి ఫ్లోరెన్స్ తెలిపారు

## పాలకుర్తి ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా సీసీ కెమెరాలకై ఉచితంగా లక్ష రూపాయల చెక్కును అందించిన

### కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈరెంటి సాయి కృష్ణ



**పాలకుర్తి నవభూమి జనవరి 03** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు నడుమ అంగరంగ వైభవంగా శాలువాతో ఎమ్మెల్యేని సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత, జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఈరెంటి సాయి కృష్ణ రాజీవ్ చౌరస్తాలో నూతన నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడం కోసం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల క్షేమం,బాగోగులు కోసం ప్రజలు దారిదోపిడికి ,దొంగతనాలకు గురికాకుండా, దొంగతనలను అరికట్టేందుకు ఎంతగానో నిఘా నేత్రాలు ఉపయోగపడుతుందని అన్నారు..

## ఘనంగా శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామీ ఆలయంలో వసంత పంచమి వేడుకలు

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 03** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైనటువంటి శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో వసంత పంచమివేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాశ్రీచండీకాదేవి అమ్మవారికిఅభిషేకం,కుంకుమార్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్దఎత్తున తరలివచ్చిచిన్నారులకు సామూహిక అక్షర ఆభ్యాసం నిర్వహించారు. ఈసందర్భంగా కొడకండ్ల మండలం జీ బి తండాకు చెందిన గుగులోతు రామకృష్ణ, కౌసల్య దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ సూపరడెంట్ కొత్తపల్లి వెంకటయ్య అర్చకులు, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్కుమార్, నాగరాజు, సిబ్బంది, భక్తులు తదితరులుపాల్గొన్నారు..



## మహబూబాబాద్ జిల్లాలో సదరం సర్టిఫికెట్‌ల కోసం స్లాట్ బుకింగ్ ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 3 నవభూమి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లాలో దివ్యాంగులకు వైకల్య పరీక్షలు నిర్వహించి, అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్లు అందించేందుకు ఫిబ్రవరి నెలలో సదరం క్యాంపులు నిర్వహించబడతాయి. ఈ క్యాంపుల కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ఫిబ్రవరి 4, 2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి అన్ని మీ సేవా కేంద్రాల్లో ప్రారంభమవుతుంది.దివ్యాంగులు తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత తేదీన మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో జరిగే సదరం క్యాంపులో హాజరుకావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## వేల గొంతులు,లక్ష డప్పుల పోస్టర్ విడుదల



**కాటారం,ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:**వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7 వ తేదీన తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల మహాసభ ను విజయ వంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లక్ష డప్పులు మహా ప్రదర్శన పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంతెన చిరంజీవి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటానికి హైదరాబాదులో ఫిబ్రవరి నెల 7 వ తేదీన నిర్వహించే సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున మాదిగలు, ఉప కులాలు,డప్పు కళాకారులు తరలిరావాలని కోరారు.ప్రతి ఇంటి నుంచి ఒక డప్పు తీసుకొని రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య,మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేష్,ఉపాధ్యక్షులు చిపెల్లి చిన్ని,గద్దల రమేష్,నీలాల రాజు,నీలాల సమ్మయ్య,సతీష్,రాఖి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణపై ప్రభుత్వం చూపుతున్న వివక్షతకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి జనవరి 03** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి ఆదేశాల మేరకు..జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో..బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షకు నిరసనగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ..తెలంగాణాకు కేంద్ర బడ్జెట్ కేటాయించకపోవడం దారుణమని అన్నారు.రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు, ఇద్దరు మంత్రులు ఉండి,రాష్ట్రానికి బడ్జెట్ తీసుకోరకపోవడం బీజేపీ నాయకుల చేతకానితనానికి నిదర్శనం అని, బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని కేవలం ఓట్ల కోసం మాత్రమే చూస్తుంది అని విమర్శించారు, ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు ఆలోచించి బీజేపీ మతత్వ నాయకులకు ప్రజల మధ్య కులం మతం పేరుతో గోడ వలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకునే నాయకులకు బుద్ధి చెప్పాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాన్ కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, ఎక్స్ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కారు పోతుల శ్రీనివాస్, జిల్లాఎస్సీ సెల్ ఉపాధ్యక్షు జలగం కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్,ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు లావుడియా భాస్కర్, సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్, పన్నీర్ వెంకన్న,నలమాస రమేష్,ఎల్లయ్య తదితర ముఖ్య సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణపై ఏనాటికీ ప్రేమ లేదు

- పార్టీ నష్టపోతుందని తెలిసినాకూడాఇచ్చిన
- హామీమేరకు తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చింది
- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే,
- మామీడాల.యశస్విని రెడ్డి

**పాలకుర్తి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 03** కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణపై ఏనాటికీ ప్రేమలేదని,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు తెలంగాణను అప్పుల రాష్ట్రంగా తయారు చే సి నా యం ని పా ల కు ర్తి ని యె ా జ క వ ర్గ ఎ మ్మెల్యే మామీడాల.యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల.ఝాన్సిరెడ్డిలు విమర్శించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర బడ్జెట్ పొలిటికల్ బడ్జెటని,పూర్తి మెజారిటీ దక్కలేదు కాబట్టే అధికారాన్ని కాపాడుకునేందుకు పెట్టిన బడ్జెట్ ఇదన్నారు.కేంద్ర బడ్జెట్లో సామాన్య ప్రజానికానికి ఒరిగింది ఏమి లేదన్నారు.తెలంగాణ నిధులు సాధించేందుకు కృషి చేస్తామని చెపుతూ తెలంగాణనుంచి బీజేపీ ఎంపీలు8మంది గెలిచినా కూడా వారు సాధించిందేమిలేదని మండిపడ్డారు..నిర్మల సీతారామన్ పొలిటికల్ బడ్జెట్టని ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీనిచ్చి ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు.నిరుద్యోగులకు బీజేపీ 20 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉందని,పదవినీ కాపాడు కునే%శీ%దుకే ఈబడ్జెట్ తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు.సామాన్యులకు ఉపశమనం కలిగించేలా ఒక్క చర్య లేదని, రాష్ట్రానికి తగిననిధులు, ప్రాజెక్టులు సాధించేంతవరకు పోరాడుతామని అది మాబాధ్యతన్నారు.కేంద్ర%శీ% తెలంగాణకు నిధులు ప్రకటించక పోవడం చాలా బాధాకర మన్నారు.పార్ల మెంట్లో కొట్లాడైన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో కలసి రాష్ట్రానికి నిధులను తీసుకు వస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు.తెలిపారు.



## వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటాం

### ఆర్డబ్ల్యూఎస్ డిఈ రమేష్



**మహాముత్త్రారం పిబ్రవరి03 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల గ్రామపంచాయతీ పరిధిలో డ్రింకింగ్ వాటర్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, నీటి సరఫరా చేసే మోటార్లు, చేతిపంపులని ఆర్డబ్ల్యూఎస్ డీఈ రమేష్ పరిశీలించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ శాఖ కలిసి చర్యలు తీసుకోనున్నట్టు ఆర్డబ్ల్యూఎస్ డీఈ రమేష్ మరియు పంచాయతీ కార్యదర్శి వేణు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహెూత్సవం

**కాటారం,ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం చింతకాని గ్రామంలో వెలసిన పురాతన చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని సోమవారం కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాఘ శుద్ధ వసంత పంచమి సందర్భంగా సోమవారం ఉదయం శ్రీ భూనీల సహిత చెన్నకేశవస్వామి వారికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి, స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణలు,మేళ తాళాల మధ్య స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. దేవాలయ అర్చకుల అధ్వర్యంలో అభిషేకము,లోక కల్యాణం కోసం హెూమం,ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కళ్యాణ మహెూత్స వానికి హాజరైన భక్తులకు ఆలయ పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

**తొర్రూరు, నవభూమి :** సమాజ సేవకు మహాసంకల్పం అవసరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని 2వ వార్డులో మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతులమీదుగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 2వ వార్డులోని పేదలకు ఎమ్మెల్యే చేతులమీదుగా దుప్పట్లను పంపిణీ చేసి మొక్కను నాటారు. సుమారు 200 మందికి పైగా శ్రావణ్ కుమార్ బిర్యానీ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు.కాంగ్రెస్ యువ నాయకులు శ్రావణ్ కుమార్ సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు.జన్మదిన వేడుకల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా





సురేందర్ రెడ్డి,అనుమాండ్ల నరేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న,బిక్షం గౌడ్,గంజి ప్రసాద్ రెడ్డి, దొంగరి శంకర్, శ్రీనివాస చారి,పెద్ది ప్రవీణ్ గౌడ్, మహేందర్, నాగిరెడ్డి, వెన్నెం సోమిరెడ్డి, రాయపల్లి రాజు, మార్క అరుణ్,గిరిధర్,రాంబాబు, భూతం భరత్,చంటి,తదితరులు, పాల్గొన్నారు.

### జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించేందుకు

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

- 1 -19 సంవత్సరాల వయస్సుగల ప్రతిఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలుతీసుకోవాలి
- జాతీయ నులిపురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ఫిబ్రవరి 03 నవభూమి:** ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలోనే విద్యార్థులకు ఈ మాత్రలు తినిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ టాబ్లెట్ వేసుకోవడంలో ఏ ఒక్క విద్యార్థి దూరం కాకూడదని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం టాబ్లెట్లు అందించాలన్నారు. 1 నుంచి 2 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 2 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు 400 మిల్లి గ్రాముల ఒక మాత్ర చూర్ణం చేసి అంగన్వాడీ కేంద్రాల్లో తినిపించాలన్నారు. 4 నుండి 19 ఏళ్లు వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్, గురుకుల, కే.జి.బి.వి ల్లో ఒక మాత్ర 400 మిల్లి గ్రాముల మందును దగ్గరుండి తినిపించాల్సి ఉంటుందన్నారు.